ప్రపంచంలో విపరీతంగా తేళ్ళు దొరికే దేశంలో నేను ప్రస్తుతం కారులో ప్రయాణిస్తున్నాను. బీ రాడ్ సలీవ్‌ఎలో ఒక పెట్రోల్ బంకు దగ్గరకి వెళ్ళే లోగా ఆగి తేళ్ళు కోసం వెతకాలని నాకు చాలా ఆత్రంగా ఉంది. గంట క్రితం ఇస్మాలియా వదిలిన తర్వాత ఒక

# విజిటర్

ఆంగ్లమూలం

రోల్డ్ డాల్

అనువాదం


వీరభద్రరావ్ పప్పు



కారునిగానీ - ఒక్క ప్రాణినిగాని నేను చూళ్ళేదు. ఈ విషయం తల్చుకుంటే నాకు చాలా ఆనందంగా ఉంది. ప్రపంచంలోకెల్లా అద్భుతమైనది సినాయ్ ఎడారి. కారుని పక్కకి పోనిచ్చి ఇంజన్ ఆపాను. నాకు చాలా దాహంగా ఉంది. ఓ నారింజ పండు తిన్నాను. నా తెల్ల టోపీ నెత్తిమీద పెట్టుకుని, మెల్లిగా కారులోంచి బైటికి - ఎండలోకి వచ్చాను. ఒక్క నిమిషం కదలకుండా చుట్టూ ఉన్న అద్భుత దృశ్యాన్ని చూస్తూ నిలబడి పోయాను.

మండుతున్న సూర్యుడు విశాలంగా వేడిగా ఉన్న ఆకాశం, దాని కింద పసుపు రంగులో ఉన్న ఇసుక సముద్రం. నిశ్శబ్దంగా రాజ్యం చేస్తోంది. ఓ పక్షి కూత గాని, ఓ పురుగు చప్పుడుగాని లేదు. వేరే గ్రహంమీద ఒంటరిగా నుంచున్నాననే భావన కలిగింది.

కారు డిక్కీలోంచి తేళ్ళ పెట్టి, తేళ్ళను పట్టడాని కుపయోగించే వల, ట్రావెల్ తీసుకుని రోడ్ దాటి ఇసుక వైపు నడిచాను. కాల్తున్న ఇసుకలో వంద గజాలు నడిచాను. నా కళ్ళు నేలమీద వెతుకుతున్నాయి. తేళ్ళకోసం కాదు. తేళ్ళు దాక్కునే ప్రదేశాలకోసం. తేలు పగలంతా రాయికింద గాని, చిన్న చిన్న బొరియల్లోగాని దాక్కునే వింత ప్రాణి. సూర్యాస్తమయం తర్వాత మాత్రమే అవి ఆహారం కోసం బైటికి వస్తాయి.



నాకు కావల్సిన అపిస్థోఫ్థాల్మస్ అనే రకం తేళ్ళు రాళ్ళకింద దాక్కుంటాయి కాబట్టి - రాళ్ళని దొర్లించడం మొదలెట్టాను. పది పదిహేను నిమిషాలు గడిచినా ఏవీ దొరకలేదు. అప్పటికే ఎండకి, వేడికి తట్టుకోలేని పరిస్థితి ఏర్పడింది. కారు దగ్గరకి వెళ్ళి పోవాలని నిర్ణయించుకున్నాను. మెల్లిగా నడుచుకుంటూ అటూ ఇటూ చూసుకుంటూ వెడుతున్నాను రోడ్ దగ్గరికి చేరి రోడ్‌మీద కాలు పెడుతున్నాను- సరిగ్గా అప్పుడే చిన్న బొరియ కనిపించింది.

తేళ్ళను దాచే పెట్టె, పల, పక్కన పెట్టి పారలాంటి చిన్న ట్రావెల్‌తో బొరియను కెలకడం మొదలెట్టాను. అలా ఇసుకను తవ్వడం నాకు గొప్ప ఆనందాన్ని, ఆవేశాన్ని కలిగిస్తుంది. రక్తాన్ని పరుగులెత్తించి భయపెడుతుంది. అదెంత ప్రమాదమో నాకు బాగా తెలుసు. అలా తవ్వుతుంటే నా గుండె ఊపిరి తిత్తుల దగ్గరకు చేరి కొట్టుకుంటున్నట్టుగా అనిపిస్తుంది.

ఆశ్చర్యం...హఠాత్తుగా "అది" అక్కడ కనిపించింది.

ఓహ్...ఎలాంటి తేలు ! నేను కోరుకున్నది కాదు - పాండినస్ అనే ఆఫ్రికన్ తేలు. అంతేకాదు - మరో గొప్ప నమ్మలేని నిజం. ఒకటి...రెండు...మూడు...నాలుగు...అయిదు పద్నాలుగు చిన్న చిన్న పిల్లలు. తల్లి కనీసం ఆరంగుళాల పొడవు ఉంటుంది! పిల్లలు రివాల్వర్ బుల్లెట్లలా ముద్దుగా ఉన్నాయి. అది నన్ను చూసింది. బహుశ మొదటి సారిగా మనిషిని చూసి ఉంటుంది. డెక్కలు విప్పింది. తోక ప్రశ్నార్థకంలా పైకి లేపి - కుట్టడానికి సిద్ధంగా ఉంది. పల తీసుకుని దాని మీద బోర్లించి - ఒడుపుగా పైకి తిప్పాను. అది ఇటు, అటు కదులుతూ తోక ఎత్తుతూ దించుతూ నానా హడావుడిగా కదులుతోంది. పల కన్నంలోంచి విషపు చుక్క ఇసుక మీద పడటం నాకు కనిపించింది. వెంటనే దానిని, పిల్లల్ని పెట్టెలో వేసి పెట్టె మూత బిగించాను. కారులోంచి ఈథర్ తీసుకొచ్చి పెట్టె కన్నంలోంచి కింద స్పాంజ్ తడిసేదాకా పోశాను.

నాకు చాలా ఆనందంగా ఉంది, పెట్టె పైకి ఎత్తాను. లోపల తేలు కోపంగా అటు, ఇటు కదలడం నాకు తెలుస్తోంది. పెట్టెను జాగ్రత్తగా దాచి కారు సీట్లో కూర్చుని సిగరెట్ వెలిగించి కారుని పోనిచ్చాను

ఎక్కువ తృప్తిగా ఉన్నప్పుడు కారుని మెల్లగా నడపడం నా కిష్టం. నాకు బీనాట్ సలీమ్ చేరుకోవడానికి గంట పైగా పట్టింది. అక్కడే రోడ్‌కి ఎడమ వైపున ఒకే ఒక్క పెట్రోలు బంకు ఉంది. దాని పక్కనే చెక్కతో కట్టిన ఇల్లులాంటి పెట్టె ఉంది. వాటి కెదురుగా రోడ్‌కి అవతల వైపున అలాంటివే మరో మూడు ఇళ్ళు ఉన్నాయి. మిగిలినదంతా ఎడారి. ఎటు తిరిగినా ఒక్క మనిషి కనబడ లేదు. అప్పుడు సమయం పది నిముషాలు తక్కువ రెండయ్యింది. కారు లోపల 106 డిగ్రీల టెంపరేచర్ ఉంది.

ఇస్మాలియా వదిలే ముందు పెట్రోలు పోయించు కోవాల్సింది. మరచి పోయాను. కారులో రెండు గాలన్లు మాత్రం ఉన్నట్టుగా తెలుస్తోంది. పెట్రోలు

పంపు దగ్గరగా కారుని ఆపాను. కానీ ఎవరూ రాలేదు. హారన్ నొక్కాను. నా "లాగొండా" కారు అద్భుతమైన సంగీతాన్ని పలక బోసింది. అయినా ఎవరూ రాలేదు.

ఆరు సార్లు అలా హారన్ మోగించగా - పెట్రోలుబంకు వెనకాల ఉన్న చెక్క ఇంటి తలుపు తెరుచుకుంది. నేను కారు కిటికీలోంచి బైటికి చూస్తూనే ఉన్నాను. పొడుగాటి మనిషి బైటికి వచ్చాడు. అక్కడే నిలబడి షర్టు గుండీలు పెట్టుకుంటున్నాడు అది పూర్తయితేగాని అతను నా "లాగొండా" కేసి చూళ్ళేదు. ఓ క్షణం తర్వాత అతను నా వైపు నడవడం మొదలెట్టాడు. నెమ్మదిగా మొదటి అడుగు వేసాడు. అతి మెల్లగా రెండో అడుగు వేసాడు...

అతనికి కీళ్ళ జబ్బు ఉన్నట్టుగా స్పష్టంగా తెలుస్తోంది. ప్రతి అడుగు వేసేముందు కాలు గాలిలోకి ఎత్తి - ఏదో పురుగుని చంపడానికి ప్రయత్నిస్తున్నంత బలంగా పాదం నేల మీద మోపుతున్నాడు.

నాకు అక్కణ్ణుంచి వెళ్ళిపోవాలనిపించింది. కారు స్టార్టు చేసి అక్కణ్ణుంచి బైటపడాలనిపించింది. కాని ఎలా? నాకు పెట్రోలు కావాలికదా! కారులో కూర్చుని రాక్షసుడిలా నడిచి వస్తున్న అతని కేసి చూస్తూ ఉండిపోయాను. ఎన్నో సంవత్సరాలుగా అతనికా జబ్బు ఉండి ఉంటుంది. సిఫిలీస్ లాంటి జబ్బులు ఎంతో కాలం శరీరంలో ఉండి పోతే వచ్చే జబ్బు అది. డాక్టర్లు ఆ జబ్బుని టేబ్స్ "డోర్సాలిస్" అని పిలుస్తారు. ఈ జబ్బు వెన్నెముక మీద తన ప్రభావాన్ని చూపుతుంది. నరాల పక్కన ఉండే దారం లాంటి కండరాల్ని, దారుణంగా పాడు చేస్తుంది జబ్బు.

ఆ మనిషి-అతను అరబ్ మనిషి-నాకారు దగ్గరగా వచ్చి కిటికీలోంచి లోపలికి తొంగి చూశాడు. నా కసలే రోగగ్రస్తుల్ని చూస్తే భయం. అతను ఒక అంగుళం కూడా దగ్గరకు రాకుండా ఉంటే బాగుంటు నని పించింది. నేను కొంచెం పక్కకి జరిగాను నా జీవితంలో అలాంటి రోగిష్టి మనిషిని చూడటం అదే మొదటి సారి. ఎన్నాళ్ళనుంచి అతనా రోగంతో బాధపడున్నాడో కాని అతని మొహం పాతబడి పోయిన చెక్క బొమ్మలా ఉంది. అతన్ని చూస్తె సిఫిలీస్ కాకుండా మరెన్ని రోగాలతో బాధపడు తున్నాడో అని పించింది.

"సలాం" అతను గొణిగాడు.

"పెట్రోలు టాంకు నింపు"

అతను కదలకుండా నాకారు లోపల భాగాన్ని ఆశ్చర్యంగా చూస్తూన్నాడు. ఏదో దుర్వాసన అతన్నుంచి దూసుకు వచ్చింది.

"త్వరగా కానియ్-నాకు పెట్రోలు కావాలి."

అతను నాకేసి వింతగా చూశాడు. "చూపులో ఏదో హేళన నాకు గోచరించింది..."నేను బీరాడ్ సలీంకి రాజుని, నీకు దమ్ముంటే నాతో గొడవ పెట్టుకో చూస్తాను." అన్నట్టుగా ఉంది. ఒక ఈగ అతని కంట్లో మూల చేరింది. అతను

దాన్ని గురించి పట్టించు కోలేదు.

"నీకు పెట్రోలు కావాలా?"

నాకు కోపం వచ్చింది. కాని తమాయించుకుని "అవును బాబూ! నీకు ఎంతో కృతజ్ఞుడి నై వుంటాను." అన్నాను.

నా ప్రవర్తనలో సంతృప్తి పొందిన వాడిలా తల ఊపి కారుముందు వైపుకి వెళ్ళాడు. నేను నాసీసా తీసుకుని గ్లాసులో వంపుకుని సిప్ చేశాను. అతని మొహం నాకు గజం దూరంలో మాత్రమే ఉంది. అతని ఊపిరి తీసుకుంటున్నపుడెల్లా ఎన్ని లక్షల క్రిములు నావైపు వస్తున్నాయో నాకే తెలియదు మరో రెండు గుక్కలు తాగే సరికి కాస్త ధైర్యం వచ్చింది. అయినా నేను తాగుతున్నది విస్కీ కాబట్టి అతన్నుంచి వచ్చే క్రిములు నా నోటిని, గొంతుకను ఏవీచెయ్యలేవని ధైర్యం కలిగింది. కారు వెనుక సీట్లో ఉన్న పుచ్చకాయతీసి-పెద్దముక్క కోసి తినడం ప్రారంభించాను. అలాంటి వేడి వాతావరణంలో పుచ్చకాయ ఎంతో బావుంటుంది. విస్కీ తాగుతూ, పుచ్చకాయ తింటూ కాలక్షేపం చేస్తున్నాను.

"పెట్రోలు నింపాను. నీళ్ళు, ఆయిల్ ఉన్నాయో లేవో చూస్తాను." కిటికీ దగ్గరకి వచ్చి అరబ్ నాతో అన్నాడు.

అతను నాకారు జోలికి పోకుండా ఉంటే బాగుండు ననిపించినా అతనితో వాదనకి దిగడం ఇష్టం లేక ఊరుకున్నాను. అతను కారుకి ముందువైపు వెళ్ళాడు. అతను నడుస్తూంటే రాగిన హిట్లర్ ఒరిగాడు పట్టుకుని నడుస్తున్నట్టుగా ఉంది.

"దేబ్నుదోర్నాలెస్"- ఊపిరి పీలుస్తున్నా, వదులుతున్నా అదే జ్ఞాపకం వస్తోంది. మరో పుచ్చకాయ ముక్క కోసుకుని కత్తితో దాని గింజలు తీసే ప్రయత్నంలో ఉన్నాను. తల పైకెత్తి చూసేసరికి - అరబ్బు మనిషి బోనెట్ కుడిభాగం పైకెత్తి ఇంజన్ మీదకి వంగి ఉండటం కనిపించింది. అతని తలకాని, చేతులుకాని, భుజాలుకాని నాకు కనబడ్డంలేదు. అతను అక్కడే ఏం చేస్తున్నట్టు. కారు విండ్‌షీల్డుమీద కొట్టాను. అతను వినిపించుకోలేదు. తల కిటికీలోంచి బైటికి పెట్టి "ఏయ్-నువ్విలా రా!" అని గట్టిగా పిలిచాను.

వంగున్న మనిషి లేచి నిలబడ్డాడు. బానెట్‌లోంచి చేతులు బైటికి తీశాడు. అతని చేతిలో నల్లగా, పొడుగ్గా, వంకర్లు తిరిగి, సన్నగా......

"భగవంతుడా! వాడికి ఇంజన దగ్గర పాము కనిపించి నట్టుంది."

అతను వెనక్కి తిరిగి నావైపు వస్తూ వెకిలిగా నవ్వాడు. చెయ్యి పైకెత్తి ఆ నల్లటి ఆకారాన్ని నాకు చూపిస్తూ పట్టుకున్నాడు. దగ్గరగా చూశాను. అది పాము కాదు. నా కారు ఫ్యాన్ బెల్ట్.

ఏపీ తెలియని ఎడారిలో, జన సంచారం లేని ఎడారిలో ఈ రకంగా చిక్కుకు పోతానని ఎప్పుడూ ఊహించ లేదు నాకు చాలా చిరాకుగా ఉంది. తెగిపోయిన ఫ్యాన్ బెల్ట్‌కేసి చూస్తూ ఉండి పోయాను. ఏం చెయ్యాలో అర్థం కాలేదు.

"అది తెగిపోయిందని నేను గుర్తించడం మంచిదైంది." అరబ్ అంటున్నాడు.

బెల్టు అతని చేతిలోంచి తీసుకుని పరీక్షగా చూస్తూ

"కోసేసావా" అనడిగాను.

కోసేసానా? నాకేం అవసరం?" అతను మెల్లగానే సమాధానం చెప్పాడు.

నిజం చెప్పాలంటే దాన్ని వాడు కోసేసాడా లేదా అన్న విషయం నిర్ధారించడం అంత సులభమైన విషయం కాదు. దానంతట అదే తెగిపోయినట్టు కనిపించడానికి అతను ఓ పని ముట్టును కూడా ఉపయోగించి ఉండవచ్చు. నిజంగా నా ఊహ కరెక్టయినా - దాని పరిణామాలు వేరే రకంగా ఉంటాయని నేను ఇంకేమీ అన్లేదు.

"ఫ్యాన్ బెల్టు లేకుండా నేను వెళ్ళలేనన్న విషయం నీకు బాగా తెలుసు."

అతను పుచ్చ బద్దట్టుగా ఉన్న చిగుళ్ళు కనిపించేలా నవ్వాడు.

"అలా వెడితే నువ్వు మూడు నిమిషాల్లో మాడి మసై పోతావు." అన్నాడు.

"మరేం చెయ్యమంటావ్?"

"ఇంకో బెల్టు సంపాయించి పెడతాను."

"నువ్వా? ఎలా"

"నా దగ్గర టెలిఫోన్ ఉంది దానికి డబ్బు కడితే ఇస్మాలియా ఫోన్ చేసి చెప్తాను. అక్కడ లేదంటే కైరోకి ఫోన్ చేస్తాను."

"అల్లాగా" కారులోంచి బైటికి వస్తూ ఓ కేక వేశాను ఆనందంగా-

"అది సరేగాని ఈ భూతాల ప్రదేశానికి ఫ్యాన్ బెల్టు ఎలా వస్తుంది?"

"రోజూ మెయిల్ ట్రక్ ఒకటి వస్తుంది. రేపు ఉదయం పది గంటలకి ఇక్కడికి వస్తుంది."

ఏమడిగినా ఆలోచించకుండా ఠక్కున సమాధానం చెప్తున్నాడు. "అసలీ వెధవే ఫ్యాన్ బెల్టు కట్ చేసి ఉంటాడు." అనుకున్నాను. ఈ క్షణం నుంచి జాగ్రత్తగా ఉండి వీణ్ణి ఓ కంట కనిపెడుతూండాలి.

"ఈ రకం కార్లకి కావల్సిన ఫ్యాన్ బెల్టు ఇస్మాలియాలో దొరకదు, కైరోలో ఏజంట్లున్నారు. వాళ్ళ దగ్గర దొరుకుతుంది. ఉండు! నేనే ఫోన్ చేస్తాను." అన్నాను.

అసలక్కడ ఫోన్ ఉందన్న విషయమే నాకెంతో తృప్తిని కలిగించింది.

"వెంటనే ఏదైనా ప్రత్యేక కారులో నైనా ఫ్యాన్ బెల్టు పంపించమని ఏజంట్సుకి చెప్తాను."

అరబ్ మనిషి కైరో వైపు రోడ్ కేసి చూపిస్తూ "అసలిక్కడికి రావడానికి ఆరు గంటలు తిరిగి వెళ్ళడానికి నాలుగొందల మైళ్ళు కారు నడుపుకుంటూ ఫ్యాన్ బెల్టుకోసం ఎవడొస్తాడు?" అన్నాడు.

నేను ఊరుకున్నాను.

"అసలాటైముకి మెయిల్ ట్రక్ వచ్చేస్తుంది కదా!"

"నాకు ఫోనెక్కడుందో చూపించు." అతని చెక్క ఇంటికేసి చూస్తూ అడిగాను. అంతలో నాకు మరో ఆలోచన వచ్చింది.

"అసలీ రోగిష్టి మనిషి ఉపయోగిస్తున్న టెలిఫోన్ నేను ఎలా ఉపయోగించ

గలను. మౌత్‌పీస్ నోటికి దగ్గరగా ఉంటుంది. ఏమాత్రం అవకాశం ఉన్నా సిఫిలిస్ వచ్చేస్తుంది. అదెంత అంటురోగమో డాక్టర్లు చెప్పారు. ఏమైనా జాగ్రత్తగా ఉండాలి! అసలు వాడి కొంపలోకి వెళ్ళడమే మానుకోవాలనుకున్నాను.

సకల రోగ భూయిష్టమైన అరబ్ మనిషి మొహంలోకి చూస్తూ అలా నిలబడి పోయాను. పైన ఎండ పేల్చేస్తోంది.

"ఫోన్ కావాలా?"

అక్కర్లేదు. నీకు ఇంగ్లీషు చదవడం వచ్చా!"

"ఆ-వచ్చు."

"వెరీగుడ్. కైరోలో ఏజంట్ పేరు, నా కారు పేరు, నాపేరు నీకు రాసిస్తాను. నేనెవరో వాళ్ళకి బాగా తెలుసు. ఏం కావాలో వాళ్ళకి చెప్పు — అసలా మనిషిని ప్రత్యేకంగా కారిచ్చి ఇక్కడికి పంపించమని నా మాటగా చెప్పు. వాళ్ళ కయ్యే ఖర్చంతా భరిస్తానని కూడా చెప్పు. అలా కుదరకపోతే మెయిల్ ట్రక్ బైల్దేరే సమయానికి ఇస్మాలియా పంపించ మని చెప్పు. అర్థమైందా?"

"అయ్యింది."

విషయమంతా ఓ కాయితంమీద రాసి అతనికి అందించాను. కాళ్ళు ఎత్తి ఎత్తి వేస్తూ అతను తన చెక్క ఇంట్లోకి వెళ్ళిపోయాడు. నేను కారులోకి వెళ్ళి సీట్లో కూర్చుని ఏంచెయ్యాలా అని ఆలోచిస్తున్నాను.

గ్లాసులో విస్కీ పోసుకుని-మళ్ళీ సిగరెట్ అంటించుకున్నాను. ఈ రోడ్ మీద ట్రాఫిక్ ఉండదా? ఎవరో ఒకరు ఇటు వైపుగా రారా? వచ్చినా ఉపయోగం? నా కారు, సామాను, అరబ్బు మనిషి దయకి వదిలేసి-ఏదైనా కారు వస్తే అందులో వెళ్ళాలి. అలా చేయగలనా? ఏమో-నాకే తెలియదు. ఒకవేళ ఆ రాత్రి అక్కడే ఉండి పోవల్సి వస్తే కారులో ఉండిపోయి తాళం వేసేసుకుని - సాధ్యమైనంత సేపు మెలకువగా ఉండటానికి ప్రయత్నిస్తాను. అంతేగాని ఎట్టి పరిస్థితుల్లోను ఆ మృగం ఉండే చెక్క ఇంట్లోకి మాత్రం వెళ్ళను. చస్తే వాడు ఇచ్చే భోజనం చెయ్యను. నా దగ్గర విస్కీ ఉంది. నీళ్ళున్నాయి. సగం పుచ్చకాయ ఉంది. పెద్ద చాక్లెట్ స్లాబ్ ఉంది. ఆ రాత్రికి నాకవి చాలు.

వేడి భరించ లేనట్టుగా ఉంది. కారులో థర్మామీటరు 104 డిగ్రీలు చూపిస్తోంది. బైట ఇంకా ఎక్కువ వేడిగా ఉంది. విపరీతంగా చెమట కారి పోతోంది. భగవంతుడా! ఎలాంటి ప్రదేశంలో చిక్కుకు పోయాను! పైగా ఎలాంటి మనిషి తోడు ఉన్నాడు ! !

పదిహేను నిముషాల తర్వాత అరబ్ మనిషి వచ్చాడు. వాడు కారు దగ్గరికి నడచి రావడం జాగ్రత్తగా గమనించాను.

"కైరో వాళ్ళతో ఫోన్లో మాట్లాడాను-ఫ్యాన్ బెల్టు రేపు ఉదయం మెయిల్ ట్రక్‌లో వస్తుంది. అంతా ఎరేంజ్ చేసేసాను." కిటికీలో తల పెట్టి చెప్పాడు.

"వెంటనే పంపడం కుదురు తుందేమో అడగలేదా?"

"ఏ మాత్రం పడరదని చెప్పారు."

"నిజంగా అడిగావా?"

అతను అమాయకపు నవ్వొకటి విసిరాడు. అతను వెళ్ళిపోవాలని ఆశిస్తూ పక్కకి తిరిగి చూస్తున్నాను.

"విజిటర్స్ కోసం ఇక్కడ వేరే ఇల్లు ఉంది. అక్కడ హాయిగా పడుకోవచ్చు నా పెళ్ళాం వంటచేసి పెడుతుంది. కాని అందుకు డబ్బు ఇవ్వాలి."

"నువ్వు, నీ పెళ్ళాం కాకుండా ఇంకా ఎవరు ఉంటున్నారిక్కడ?"

"మరొకరుంటున్నారు!" అని రోడ్ కి అవతల ఉన్న చెక్క పెట్టెల్లాంటి ఇళ్ళ కేసి చూపించాడు. ఆంతలో మధ్య ఇంటి దగ్గర ఓ మనిషి నిలబడ్డాడు. మనిషి పొట్టిగా, లావుగా ఉన్నాడు. ముతక బట్టలు వేసుకున్నాడు. కదలకుండా గుమ్మం దగ్గర నిలబడి నా కేసి చూస్తున్నాడు.

"ఎవరతను?"

"నా బావమరిది."

"అతనేం చేస్తుంటాడు."

"నాకు సాయం చేస్తుంటాడు."

"నేను కారులో పడుకుంటాను. నాకు భోజనం తయారు చెయ్యక్కర్లేదు. నా దగ్గర ఉంది." తల ఊపి అతను టెలిఫోన్ ఉన్న ఇంటివైపు వెళ్ళి పోయాడు. నేను కారులో ఉండిపోయాను. అంతకన్నా ఏం చెయ్యగల్ను. సమయం రెండున్నర అయ్యింది. రెండు, మూడు గంటలు గడిస్తే కాస్తంత చల్ల బడుతుంది. అప్పుడు కాసేపు అటు ఇటు తిరగొచ్చు. తేళ్ళ కోసం వేట ప్రారంభించ వచ్చు. కారులో వెనక్కి వంగి పుస్తకాలు పెట్టెలోంచి ఓ పుస్తకం తీసుకున్నాను. నా కారులో ఉన్న నలభై పుస్తకాలు ప్రపంచంలోకల్లా గొప్ప పుస్తకాలు, అవి ఎన్నిసార్లు చదివినా మళ్ళీ మళ్ళీ చదవొచ్చు.

పుస్తకం తెరిచాను.

కాసేపు చదివాక తలపైకెత్తి చుట్టూ చూశాను. రోడ్ అవతల ఇంటిదగ్గర నిలబడ్డ మనిషి ఇప్పుడు అక్కడ లేడు. చుట్టూ కనుచూపు మేరలో ఏ మనిషి లేడు. నిశ్శబ్దం, భయంకరమైన నిశ్శబ్దం, ఒంటరితనం. ఘోరమైన ఒంటరితనం కాని నన్ను ఎవరో ఒకరు గమనిస్తున్నారని నాకు తెలుసు. నా ప్రతి కదలిక, నేను చేస్తున్న ప్రతి విస్కీ సిప్-నేను తాగుతున్న ప్రతి సిగరెట్ దమ్ము ఎవరో ఒకరు గమనిస్తూనే ఉన్నారు. నాకు హింసలో నమ్మకం లేదు. అందువల్ల ఎప్పుడూ నేను తుపాకి తీసుకెళ్ళను. కాని నా దగ్గర ఒకటి ఉండుకోవాల్సిందనిపించింది. అసలు కారు స్టార్టుచేసి ఇంజన్ వేడెక్కేదాకా ముందుకి వెళ్ళిపోదామనికూడా అనిపించింది.

కాని ఎంతదూరం వెళ్ళగలను?

ఎండ పేల్చేస్తోంది. ఫ్యాన్ లేకుండా కారులో వెళ్ళడం ఎంత ప్రమాదం!

మహా అయితే ఓ మైలు లేదా రెండు! ఆ తర్వాత ...... ఏదైనాకానీ! నేను కదలను. అక్కడే ఉండి పుస్తకం చదువు కుంటాను - అనుకున్నాను.

ఓ గంట గడిచాక - జెరుసలం వైపునుంచి నల్లటి ఆకారం ఒకటి వస్తున్నట్టుగా దూరంనుంచి కనిపించింది. పుస్తకం పక్కన పెట్టి కళ్ళు కదప కుండా అటే చూస్తున్నాను. అది పెద్దదిగా పెరుగుతూ దగ్గరౌతోంది. అది వేగంగా చాలా వేగంగా కదిలి వస్తోంది. మరి కొన్ని క్షణాల్లో అదో కారని తెలిసింది. నేను కారు లోంచి బైటికి వచ్చి - ఆపమని సౌంజ్ఞ చెయ్యడానికి రోడ్ పక్కకి వెళ్ళి నుంచున్నాను.

మరో పావు మైలు దూరంలో ఉందనగా కారు స్పీడు తగ్గించి. అది రోల్స్ రాయిస్ కారన్న విషయం నాకు అర్థమైంది. నేను ఓ చెయ్యి పైకెత్తి అలానే ఉంచాను. ఆకుపచ్చ రంగ రోల్స్ రాయిస్ కారు - వచ్చి నా లాగొండా పక్కనే ఆగింది.

నా ఆనందానికి హద్దులేదు. అక్కడికి వచ్చిన కారు ఫోర్డుకాని, మారిస్ కాని అయితే మామూలుగా సంతోష పడేవాణ్ణి కాని ఇంత అమితానందం కలిగేది కాదు. కాని అది రోల్స్‌రాయిస్. అంటే నాకు తప్పకుండా అతన్నుంచి సహాయం లభిస్తుంది. ఇక్కడ మీకో చిన్న రహస్యం చెబుతాను. రోల్స్ రాయిస్, ఇసోటా, లాగొండా-ఇలాంటి పెద్ద కార్లు ఉన్నవారి మధ్య ఓ రకమైన సౌభ్రాతృత్వం ఉంటుంది. ఒకరి నొకరు గౌరవించు కుంటారు. దీనిక్కారణం ఒకటే ధన వంతుడు ధనవంతుణ్ణి గౌరవిస్తాడు.

రోల్స్ రాయిస్ నడుపుతున్నతను కారు దిగి నా దగ్గరకు వచ్చాడు. అతను సన్నగా పొట్టిగా ఉన్నాడు పాలరంగులో ఉన్న తెల్లని సూటు వేసుకున్నాడు. అతను సిరియా దేశస్థుడు అనిపించింది. అంత వేడిలోను అతను ఎంతో ప్రశాంతంగా కనిపిస్తున్నాడు.

"మీకేమైనా ఇబ్బంది వచ్చిందా?" అనడిగాడు. నేనతన్ని పరిచయం చేసుకుని జరిగినదంతా వివరించి చెప్పాను.

"మైడియర్ ఫెలో - ఎంత కష్టం! ఎంత దురదృష్టం! చిక్కుకు పోడానికి ఇది అనువైన ప్రదేశం కాదు."

"నిజంగా!"

"కొత్త ఫ్యాన్ బెల్టుకి ఆర్డరిచ్చారుకదూ!"

"ఆ - ఈ పెట్రోలు పంపు యజమానిని నమ్మవచ్చా!"

"తన చెక్క ఇంట్లోంచి బైటికి వచ్చిన అరబ్ మా దగ్గరికి వచ్చాడు. కారులో వచ్చినతను నా తరఫున అరబ్బు భాషలో అతన్ని ప్రశ్నించడం మొదలెట్టాడు. వాళ్ళిద్దరూ మంచి పరిచయస్థులని, అరబ్బుకి కారులో వచ్చినతనిమీద చాలా గౌరవం ఉందని నేను గ్రహించాను. అతను వంగి వంగి మాట్లాడుతున్నాడు.

"అతను ఫ్యాన్ బెల్ట్‌కి ఆర్డర్ చేసాడు - కాని ఏటి పరిసితులోను మీరు దేవ

ఉదయం వరకు ఇక్కణ్ణించి కదల్లేరు. ఇంతకీ మీరు ఎటు వెళుతున్నారు?"

"జెరుసలం వెళుతున్నాను. కాని ఇక్కడ రాత్రి గడపటం నా వల్ల కాదు." అన్నాన్నేను.

"నిజమే - ఇక్కడ గడపటమంటే చాలా కష్టం" అని తన తెల్లని పళ్ళు కనిపించేలా నవ్వాడు అతడు జేబులోంచి సిగరెట్ కేస్ తీసి నాకో సిగరెట్ ఇచ్చి-తనోటి తీసుకున్నాడు - సిగరెట్ కేస్ కేసి దీక్షగా చూశాను. అది బంగారంలో చెయ్యబడి రాళ్ళు, రత్నాలు పొదగబడి ఉంది. అది ఎంతో అందంగా ఉంది. నా సిగరెట్ అంటించి, తనూ అంటించుకున్నాడు.

అతను సిగరెట్ దమ్ము గట్టిగా పీల్చాడు.

తల పైకెత్తి పొగ ఆకాశం వైపు ఊదాడు.

"మనం ఇంకాస్సేపు ఇక్కడే ఉంటే ఎండకి మాడిపోతాం. మీకు అభ్యంతరం లేకపోతే ఓ సలహా చెప్తాను."

"చెప్పండి."

"ఇలాంటి సూచన నాలాంటి కొత్తవాడి నుంచి రావడం మీకు ఆశ్చర్యంగా ఉండొచ్చు.........."

పరవాలేదు - చెప్పండి."

"మీరు రాత్రి ఇక్కడే ఉండట మన్నది కష్టం. అందుచేత మీరు నాతోవచ్చి రాత్రి మా ఇంట్లో ఉండండి."

అది! రోల్స్‌రాయిస్ లాగొండాకేసి చూసి నవ్వుతోంది. ఫోర్డుకాని, మారిస్ కాని కనబడితే అలాంటి నవ్వు దానికి రాదు.

"అంటే ఇస్మాలియా వెళదామా?"

"కాదు - కాదు-మా ఇల్లు ఇక్కడికి దగ్గర్లోనే ఉంది. అదిగో అక్కడే..." తను వచ్చిన వైపు చేయి చూపిస్తూ అన్నాడు.

"మీరు ఇస్మాలియా వెళుతున్నట్టున్నారు. నా కోసం మీరు ప్రోగ్రాం మార్చుకోడం నా కిష్టంలేదు."

"నేనసలు ఇస్మాలియా వెళ్ళడం లేదు. నేను పోస్టు కలెక్ట్ చేసుకోడానికి వచ్చాను. ఓ విషయం చెప్తే మీరు ఆశ్చర్యపోతారు. ఆ పర్వతం లేదూ! దాని పేరు మఘరా! నేను సరిగ్గా దాని వెనకాలే ఉంటున్నాను."

నేను పర్వతంకేసి చూశాను. అది పదిమైళ్ళ దూరంలో ఉంది. బహుశా రెండువేల అడుగుల ఎత్తు ఉంటుంది.

"అంటే ఇలాంటి ప్రదేశంలో మీ ఇల్లు ఉందంటారు?" నేను అడిగాను.

"మీకు నామీద నమ్మకం లేదా?" నవ్వుతూ అడిగాడు.

"ఆఫ్ కోర్స్, నమ్మకం లేకనికాదు. నాకు ఆశ్చర్యంగా అనిపించడం లేదు-కాకపోతే ఏడారి మధ్యలో ఒక అగంతకుడు కనిపించి ఇంత ఆదరంతో ...."

"నాన్సెన్స్- నాఉద్దేశ్యాలు స్వార్థంతో కూడుకున్నవి. నాగరికులైన

మనుషులు మాకు ఓ పట్టాన ఇక్కడ దొరకరు. ఓ అతిథి ఈ వేళ మాతో కలిసి డిన్నర్ తీసుకుంటానన్న విషయమే నాకు ఎంతో ఆనందాన్ని కలిగిస్తోంది - అన్నట్టు...నాపేరు అజీజ్..." అని కొద్దిగా వంగి షేక్ హేండ్ ఇచ్చాడు.

"నాపేరు-ఆస్వాల్డ్ కార్నెలియస్....మిమ్మల్ని కలవడం ఎంతో ఆనంద దాయకం." అన్నాను.

"నేను అప్పుడప్పుడు బీరూట్‌లో ఉంటాను." అతను చెప్పాడు.

"నేను పారిస్‌లో ఉంటాను."

"చాలా బావుంది. మరి మనం బైల్దేరదామా? మీరు రెడీయేనా?"

"కారు-నా కారు? దాన్ని ఇక్కడ వదిలేతే క్షేమంగా ఉంటుందా?"

"దాన్ని గురించి బెంగ పడక్కర్లేదు. జియద్ నాకు మంచి స్నేహితుడు. మీరు నాతో ఉన్నారంటే మరింత జాగ్రత్తగా ఉంటాడు. రెండో వాడు మంచి మెకానిక్. రేపు ఉదయం ఫ్యాన్ బెల్టు రాగానే కారుకి అమర్చి పెడతాడు. ఆ విషయం వాడికి చెప్తాను.

మేమిద్దరం మాట్లాడుకుంటుంటే రోడ్‌కి అవతల వైపునుంచి అతను మా దగ్గరకి వచ్చాడు. అజీజ్ అతనికి చెప్పాల్సిందంతా చెప్పాడు. నా కారుని జాగ్రత్తగా కాపలా కాయమని ఇద్దరికీ చెప్పాడు. వాళ్ళిద్దరూ అజీజ్ దగ్గర ఎంతో వినయంగా తలొంచుకుని నిలబడి ఉన్నారు. అతను తక్కువ మాటలు, ఖండితంగా మాట్లాడాడు. నేను బట్టలు మార్చుకోవాలి. నా సూట్‌కేసుకోసం కారు దగ్గరకి వెళ్ళాను.

"అన్నట్టు చెప్పడం మరిచాను. డిన్నర్‌కి నేనుసాధారణంగా నల్లటై వేసుకుంటాను."

"అల్లాగా" అని సూట్‌కేసు బైటికి తీస్తున్నాను.

"అదైనా ఆడాళ్ళకోసం-వాళ్ళకి మంచి డ్రెస్‌లో డిన్నర్ తీసుకోవడం ఇష్టం."

నేను వెంటనే అతనికేసి చూశాను. అప్పటికే అతను కారులోకి ఎక్కుతున్నాడు.

"రెడీ?" అతను అడిగాడు.

సూట్‌కేసు అతని కారు డిక్కీలో పెట్టి కారు ఎక్కాను. కారు కదిలింది.

మేం కారులో అవి ఇవి మాట్లాడుకున్నాం. అతను తివాసీల వ్యాపారం చేస్తాడు-అతనికి బీరూట్‌లోను, డమాస్కస్‌లోను ఆఫీసు లున్నాయట. అనేక వందల సంవత్సరాలుగా అతని కుటుంబం అదే వ్యాపారంలో ఉందట.

పదిహేడవ శతాబ్దానికి చెందిన తివాసీ పారిస్‌లో నా ఇంటి వాకిట్లో ఉందని అతనికి చెప్పాను.

"అది సిల్కు, ఊలు కలిపి నెయ్యబడి ఉంటుంది. మధ్యలో బంగారం, వెండి రంగుల్లో దారాలు ఉండి ఉంటాయి." అతను ఎంతో ఉత్సాహంగా అడిగాడు.

"అవును-సరిగ్గా అదే!"

"మైడియర్ ఫెలో! అలాంటి తివాసీని నేలమీద వెయ్యకూడదు."

"కాని - ఉత్తి పాదాలతో మాత్రమే దాన్ని తాకుతాం." అన్నాను. ఆమాట అతనికెంతో ఆనందం కలిగించింది.

కాసేపట్లో మేం ఎడంవైపుకి తిరిగి తారురోడ్ వదిలి రాళ్ళు పరచి బడిన రోడ్ మీదకి ఎక్కాం. కారు పర్వతం వైపుగా పోతోంది.

"ఇది నేను మాత్రం ఉపయోగించే స్వంత రోడ్. దీని దూరం అయిదు మైళ్ళు." అజీజ్ చెప్పాడు.

"మీకు ఫోన్ కూడా ఉందా?" రోడ్ పక్కనే ఉన్న టెలిఫోన్ స్తంభాలకేసి చూస్తూ అడిగాను.

అంతలో నాకోభయంకరమైన ఆలోచన వచ్చింది. అక్కడ పెట్రోలు బంకు నడిపే అరబ్ వాడిక్కూడా ఫోన్ ఉంది. అజీజ్ అక్కడికి రావడానికి అది కారణం కాదు కదా!

అతను తెలివిగా కుట్రపన్ని-అరబ్బుతో "కాస్తంత మనిషిగా నదరుగా కన బడితే కారుకున్న ఫ్యాన్‌బెల్టు కట్ చేసి నాకు ఫోన్‌చెయ్యి. నేను వచ్చి చూసి మనిషి బాగున్నాడంటే కూడా తీసికెళతాను." అని చెప్పి ఉంటాడు. స్వలింగ సంపర్కం అలవాటు ఉన్న మనుషులు ఏమైనా చెయ్యగలరు.

అంతలోనే నా ఆలోచన తప్పేమో అనిపించింది.

"ఇలాంటి ప్రదేశంలో నేను ఇల్లు కట్టుకోడం, ఇలాంటి చోట నేను నివాసం ఉంటటం మీకు చాలా ఆశ్చర్యంగా ఉండొచ్చు. అవునా?" అతడు నన్ను అడిగాడు.

"అవును."

"అందరూ ఆశ్చర్య పోతారు.!"

"అందరూనా?"

"ఆ - అందరూ"

"నేనిక్కడ నివాసం ఉండటానికి మొదటి కారణం - నాకీ ఎడారితో ఓ చిత్రమైన అనుబంధం ఉంది. నావికుడికి సముద్రంతో ఉన్న అనుబంధం లాంటిది. ఆశ్చర్యంగా వుందా?"

"లేదు అర్థం చేసుకోగల్ను."

ఓ క్షణం ఊరుకుని సిగరెట్ దమ్ము లాగి "మీకు పెళ్ళయ్యిందా?" మిస్టర్ కార్ప్రిలయన్!" అనడిగాడు.

"దురదృష్టవశాత్తు కాలేదు." నేను కొంచెం ఆలోచించి చెప్పాను.

"నాకు ఒక పెళ్ళాం ఒక కూతురు ఉన్నారు." నా ఉద్దేశ్యంలో, ఏరకంగా చూసినా వాళ్ళిద్దరూ గొప్ప అందగత్తెలు. మా అమ్మాయికి పద్దెనిమిదేళ్ళు. ఆమె ఇంగ్లండ్‌లో మంచి బోర్డింగ్ స్కూల్లో చదువుతుంది. ఆమె... ..ఆమె ఇంట్లోనే ఉంటూ పెళ్ళివయసు కోసం వెయిట్ చేస్తోంది. ఇదే చాలా ప్రమాద కరమైన సమయం. ఆమెలాంటి కూతురున్న తండ్రి ఏం చేస్తాడు? ఆమెను ప్రపంచంలోకి వదల లేను ముఖ్యంగా నాకూతురు విషయంలో అది నిజం! ఆమెను బీరూట్ తీసి కెళ్ళినపుడల్లా

యువకులు దూకడానికి సిద్ధంగా ఉన్న తోడేళ్ళల్లా ఆమెకేసి చూస్తారు. అది చూసి నా మనసు పాడై పోతుంది. నాకు మొగాళ్ళ గురించి బాగా తెలుసు వాళ్ళు ఎలా ప్రవర్తిస్తారో నాకు బాగా తెలుసు. ఈ సమస్య ఉన్న తండ్రిని నేనొక్కణ్ణే కాదు-నిజమే. మిగిలిన వాళ్ళు దాన్నో జీవన సత్యంగా ఒప్పుకుని రాజీపడి పోతారనుకుంటాను. వాళ్ళు కూతుళ్ళని ప్రపంచం మీదికి వదిలేస్తారు. చూసీ చూడనట్టుగా ప్రవర్తిస్తారు. కాని... నేనలా చెయ్యలేను. నావల్ల కాదు. ఆమెను ప్రతివెధవ అహ్మద్? అలి, హమీద్-ఎవడో వెధవ అనుభవిస్తుంటే చూసీ చూడనట్టుగా ఉండలేను. అది రెండో కారణం నేను ఈ ఎడారిలో నివసించడానికి. ఆ ప్రమాదం నుంచి దాన్నిప్పుడు మరో కొన్ని సంవత్సరాలు రక్షించుకోడానికి. మీరు వివాహం లేదని చెప్పారు కదూ మిస్టర్?"

"అవును-లేదు."

"అంటే మీరు ఎప్పుడూ వివాహమే చేసుకోలేదా?"

"లేదు-అసలింత వరకు పెళ్ళి చేసుకోలేదు."

తర్వాత ప్రశ్న నేను ఊహించాను.

ఓ నిముషం తర్వాత అతను అడిగాడు.

"పెళ్ళి చేసుకోవాలని, పిల్లల్ని కనాలని ఎప్పుడూ అనుకోలేదా?"

"ఒక సారి అనుకున్నాను."

"మరి ఏం జరిగింది."


"జీవితంలో ఇప్పటి వరకు ఒకే ఒక్క స్త్రీతో సంబంధం ఉంది. ఆమె పోయాక...." అంటూగా ఆపుచేశాను.


"అంటే ఆమె చనిపోయిందా?"

తల ఊపాను. సమాధానం చెప్పడానికి గొంతులో ఏదో అడ్డుపడ్డట్టుగా అనిపించింది.

"మీ వ్యక్తిగత విషయాల్లో కలగజేసుకున్నందుకు క్షమించండి."

కొంతసేపు ఇద్దరం నిశ్శబ్దంగా ఉన్నాం-కారు సాగిపోతోంది.





ఆశ్చర్యం-అలాంటిది ఓసారి జరిగాక ఆకదాని శరీరం అంటే ఎటువంటి ఉత్సాహం కలగదు. అదో షాక్ లాంటిది. అందులోంచి బైట పడటం కుదరదు

"ప్రస్తుతం ఆవిషయం మరిచి పోయే ఉద్దేశ్యంతో ప్రపంచ మంతా తిరుగుతుంటాను"

మహారా పర్వతం దగ్గరకి చేరుకున్నాం. దాని పక్కనే మలుపులు తిరిగిన రోడ్డెమ్మట కారు పోతోంది

మనం ఆ మలుపు దాటగానే మాఇల్లు కనబడు తుంది అన్నాడు మిస్టర్ అజీజ్

మలుపు తిరిగాం-ఆశ్చర్యం!

నేను కళ్ళు నలుముకుని, కళ్ళు మరింత పెద్దవి చేసుకుని తేరిపార జూశాను నాకళ్ళ

గుందు ఓ తెల్లని భవంతి. అద్భుతమైన భవంతి. నేను నమ్మలేక పోయాను.

రాజుల కథల్లో వర్ణించే భవనంలా ఉంది-భవనం పక్కనే ఆకుపచ్చ రంగులో లాన్స్, తోట ఉన్నాయి.

"ఒప్పుకుంటారా?"

"అద్భుతం! ఆశ్చర్యం! ప్రపంచంలోని అద్భుతమైన భవంతు లన్నిటి కన్నా అందంగా ఉంది."

"అవును. నేను అల్లాగే కట్టాలనుకున్నాను. కట్టాను. నా అందమైన రాకుమారికోసం అందమైన భవనం." అన్నాడు అజీజ్...

[అవును అంత అందమైన రాకుమారిని నిర్దయుడు, అసూయా పరుడుఅయిన ఆమె తండ్రి అబ్దుల్ అజీజ్ రాజు ఈ గోడల వెనకాల బంధించాడు. ఆమెకు పురుష సౌఖ్యం లేకుండా కాపలా కాస్తున్నాడు. కామకోండి! ఆమెను రక్షించడానికి రాకుమారుడు ఆస్వాల్డ్ కార్నిలియస్ వస్తున్నాడు. రాజుకి తెలియకుండా రాకుమారి అందాన్ని, శరీరాన్ని దోచి ఆమెను సుఖపెడతాడు.]

"ఈ ప్రదేశం భవనం అద్భుతంగా ఉన్నాయని మీరు ఒప్పుకుంటారను కుంటాను."

"ఒప్పుకుంటాను."

"ఇక్కడ నేను హాయిగా, ప్రశాంతంగా నిద్ర పోతాను. నా రాకుమారికూడా! వెధవలు ఎవ్వరూ ఇక్కడికి రాలేరు."

"అవును."

"ఇది పూర్వం ఒయాసిస్ ప్రాంతం. దీన్ని నేను గవర్నమెంటు నుంచి కొన్నాను. మాకు మంచి నీటి సౌకర్యం ఉంది. స్విమ్మింగ్ పూల్ ఉంది. మూడెకరాల తోట ఉంది."

కారు మెయిన్ గేటులోంచి లోపలికి వచ్చింది. చుట్టూ పచ్చని లాన్స్, పూల మొక్కలు, అశోక వృక్షాలు - ఎంత అందంగా ఆహ్లాదంగా ఉంది. మానవుడు సృష్టించుకున్న చిన్న స్వర్గంలా ఉంది, ఫౌంటెన్లో నీళ్ళు లాన్స్ మీద పడుతున్నాయి.

కారు ఇంటి మెయిన్ గుమ్మం దగ్గర ఆగే సరికి ఇద్దరు నౌకర్లు తెల్లటి బట్టల్లో వచ్చి, కారుకి చెరో వైపున నిలబడి డోర్లు తీశారు.

ఇద్దరు నౌకర్లు ఎలా వచ్చారు?

కారులో ఇద్దరు మనుషులు వస్తారని తెలియకుండా ఇద్దరు నౌకర్లు బైటికి ఎలా వచ్చారు? స్వలింగ సంపర్కం అలవాటు ఉంది అజీజ్ నన్ను డిన్నర్‌కి గెస్టుగా తీసుకొచ్చాడేమో అన్న సందేహం మరింత ధృడపడింది. ఇదంతా నాకు భలే సరదాగా ఉంది.

అతను నన్ను ఇంటి లోపలికి తీసికెళ్ళాడు. అంత ఎండలోంచి ఒక్కసారిగా ఎయిర్ కండిషన్డు గదిలోకి వెళ్ళగానే వచ్చే "చలి" ఒంటినిండా పాకింది. నేను హాల్లో నిలబడి ఉన్నాను. అక్కడ నేలంతా పచ్చని రాళ్ళు పరచబడి ఉంది.

తెల్లటి గోడలు-వాటి మీద అందమైన బొమ్మలు, 15 వ లూయిస్ కాలానికి చెందిన అద్భుతమైన ఫర్నిచర్-సినాయ్ ఎడారిలో ఎలాంటి ప్రదేశం తయారు చేసుకున్నాడు!

సరిగ్గా అప్పుడే! ఒక స్త్రీ మెల్లగా మెట్లు దిగి క్రిందకి వస్తోంది. అజీజ్ నౌకర్లతో మాట్లాడు తున్నాడు. అతను ఆమెకేసి వెంటనే చూడలేదు. ఆమె ఆఖరి మెట్టుదగ్గరికి రాగానే అక్కడే నిలబడి తెల్లటి చేయి చాచి మెట్ల రైలింగ్ మీద పెట్టింది. ఆమె జుట్టు నల్లగా, చీకటంత నల్లగా ఉంది. ఆమె శరీరాకృతి ఎలా వుందంటే ఆమెను చూడగానే నేను పెదాలు తడుపుకున్నాను.

అజీజ్ అటుతిరిగి ఆమెను చూడగానే.

"ఓ డార్లింగ్! వచ్చారా - నేను వస్తూ ఒక అతిధిని కూడా తీసుకొచ్చాను. పెట్రోలు ఫిల్లింగ్ స్టేషన దగ్గర అతని కారు చెడిపోయింది - ఎంత దురదృష్టం - నాతో వచ్చి ఈ రాత్రికి మనింట్లో ఉండమని చెప్పాను. మిస్టర్ కార్నిలియస్... ఈమె నా భార్య."

"ఎంత అదృష్టం." అంది కొద్దిగా ముందుకు వచ్చి.

నేను ఆమె చేతిని తీసుకుని పెదాలదాకా పైకెత్తి "మీ దయతో నేను ఆనందంతో ఉక్కిరి బిక్కిరౌతున్నాను మేడమ్!" అన్నాను.

ఆమె నుంచి అద్భుతమైన సువాసనని గాలి మోసుకొస్తోంది. నేను మర్యాద పూర్వకంగా ఆమె చేతివేలిని ముద్దు పెట్టుకుంటున్నపుడు ఆమె బొటన వేలు నా చేతి కిందుగా ఉంచి - ఏదో అర్థం వచ్చేట్టుగా నా చేతిని నొక్కింది.

"దయానా ఏది?" అజీజ్ అడిగాడు."

"స్విమ్మింగ్ పూల్ దగ్గరుంది" అని చెప్పి నావైపు తిరిగి "ఫిల్లింగ్ స్టేషన్ దగ్గర ఎండలో వేగిపోయుంటారు - మిస్టర్ కార్నిలియస్ మీరు స్నానం చేస్తారా?" అనడిగిందామె.

ఆమెకు నల్లని కళ్ళున్నాయి. అవి కదిలినప్పుడల్లా అదోరకమైన కాంతిని వెదజల్లుతున్నాయి. ఆమె నవ్వినప్పుడల్లా ఆమె ముక్కుపైకి కదలి మరింత అందంగా కనబడుతోంది.

[రాకుమారి గురించి పట్టించుకో కూడదని, అంత అందంగా ఉన్న రాణిని- ఆమె గౌరాన్ని, మనసుని దోచాలని. అప్పటి కప్పుడు, అక్కడి కక్కడే రాకుమారుడు ఆస్కార్ కార్నిలియస్ నిర్ణయించుకున్నాడు]

"తప్పకుండా స్నానం చేస్తాను." అన్నాను

"నేను కూడా కాసేపు ఈతకొడతాను." అన్నాడు అజీజ్.

"అందరం కలిసి ఈత కొడదాం - మీకు ఒక స్విమ్మింగ్ డ్రస్ ఇస్తాను." అందామె.

నేను గదిలోకి వెళ్ళి స్నానం చేసాక వేసుకోవాడానికి మంచి బట్టలు తెప్పించమని చెప్పాను! "అల్లాగే" అని ఓ నౌకర్ని పిలిచి నా గది చూపించమని పురమాయించింది.

నన్ను రెండో అంతస్థులోకి తీసికెళ్ళి, ఓ గది చూపించాడు. అది తెల్లగా ఉంది. దాంట్లో పెద్ద మంచం ఉంది. దాని మీద మెత్తని పరుపు ఉంది. పక్కనే అధునాతనంగా ఉన్న స్నానాలగది ఉంది. ఇంట్లో ప్రతిచోటు శుభ్రంగా, అందంగా నాకు నచ్చేవిధంగా ఉంది. నౌకరు నా సామానంతా విప్పుదీస్తుంటే నేను కిటికీ దగ్గరకెళ్ళి బైటికి చూశాను - ఎడారి! ఆకాశం, భూమిని కల్సుకున్న చోటునుంచి పచ్చని తోట వరకు పసుపు రంగులో ఉడుకుతున్న ఎడారి. నాకు స్విమ్మింగ్ పూల్ స్పష్టంగా కన్పిస్తోంది. దాని పక్కనే పెద్ద గొడుగు నీడలో వెల్లికిలా పడుకుని పుస్తకం చదువుకుంటున్న అమ్మాయి కనిపించింది. ఆమె తెల్లని స్విమ్మింగ్ డ్రెస్ వేసుకుంది. ఆమెకు పొడవైన సన్నటి కాళ్ళు, నల్లని జుట్టు ఉన్నాయి.

ఆమె...రాకుమారి!

ఎంత అద్భుతం!

తెల్లటి రాజ మందిరంలాంటి భవనం, సౌఖ్యాలు, శుభ్రత, ఎయిర్ కండిషనర్ ఇద్దరు అందమైన ఆడాళ్ళు, కాపలా కుక్కలాంటి మొగుడు, ఆలోచించడానికి, ప్రయత్నించడానికి ఓ సాయంత్రం........

పరిస్థితులన్నీ ఎంతో అనుకూలంగా, నాకోసం కూర్చినట్టుగా ఉన్నాయి ముందున్న సమస్యలు నాకు ఉత్సాహాన్నీ, ఉల్లాసాన్నీ కలిగిస్తున్నాయి.

మామూలుగా, సాధారణంగా ప్రయత్నించడంలో నాకు ఆనందం లేదు. నా చేతిలో మంత్రదండం ఉంటే - అజీజ్‌ని ఆ రాత్రికి మాయం చేసేద్దును అని మీరను కుంటే అది పొరపాటు. నాకు మంత్ర శక్తులు అక్కర్లేదు.

నేను గది వదిలి కిందకు వస్తుంటే నౌకరు నాకూడా వచ్చాడు. మొదటి అంతస్థుకి వచ్చాక "మొత్తం కుటుంబమంతా ఈ అంతస్థులోనే పడుకుంటారా?" అనడిగాను. "ఆ - అదిగో అది అయ్యగారి గది. దాని పక్కనే ఉన్నది అమ్మగారి గది. ఎదురుగా ఉన్నది అమ్మాయిగారి గది." అని చెప్పాడు నౌకరు.

మూడు వేర్వేరు గదులు - అన్నీ ఒకదాని కొకటి దగ్గర్లోనే. విషయాన్ని మెదడులో ఓ మూలకి నెట్టేసి స్విమ్మింగ్‌పూల్ దగ్గరకి వెళ్ళాను. మొగుడూ పెళ్ళాం అక్కడే నాకోసం వేచి చూస్తున్నారు.

"ఈమె నా కూతురు దయానా!" అజీజ్ పరిచయం చేసాడు. తెల్లటి స్విమ్మింగ్ డ్రెస్‌లో ఉన్న ఆమె లేచి నిలబడింది. నేను మర్యాద పూర్వకంగా ఆమె చేతిని ముద్దుపెట్టుకున్నాను.

"హల్లో మిస్టర్ కార్నిలియస్" అంది.

ఆమె నుంచికూడా అద్భుతమైన సువాసన వస్తోంది.

ఆమె తల్లికన్నా అందంగా ఉందని పించింది. ఆమె కాళ్ళు సన్నగా పొడవుగా ఉండి తల్లిని మించిన అందగత్తెలా ఉంది. కాని తల్లి కళ్ళలో ఉన్న ఆకర్షణ, వెలుగు ఆమెకు లేవు.

[కొద్ది సేపటి క్రితమే రాకుమారి గురించి పట్టించుకోకుండా రాణిని మాత్రమే

దోచుకోవాలని రాకుమారుడు ఆస్వాల్డ్ నిర్ణయించుకున్నాడు కాని ఇప్పుడు రాకుమారిని చూశాక ఇద్దరిలో ఎవరిని దోచుకోవాలని తేల్చుకోలేని పరిస్థితి అతనికి ఏర్పడింది ఇద్దరిలోను వేర్వేరు ఆకర్షణ ఉంది అందం ఉంది ఇద్దరూ ఆనందింప చెయ్యగలరు. ఈ క్షణం, ఇక్కడ - రాకుమారుడు ఆస్వాల్డ్ ఓ నిర్ణయానికి వచ్చాడు, అదేమిటంటే-ఇద్దర్నీ దోచుకోవాలని.........

"ఆ గదిలోకి వెళ్ళి స్విమ్మింగ్ డ్రెస్ వేసుకోండి." అని సలహా ఇచ్చాడు అజీజ్. నేను తిరిగి వచ్చేసరికి ఆ ముగ్గురూ అప్పటికే నీళ్ళలోకి దిగారు. నేను కూడా నీళ్ళలోకి దూకాను. నీళ్ళు ఎంత చల్లగా ఉన్నాయంటే - నాకు ఆయాసం వచ్చింది.

"మీకు ఆశ్చర్యంగా ఉండవచ్చు. ఇవి కూల్డ్ వాటర్. ఎప్పుడూ 65 డిగ్రీల దగ్గర ఉంచుతాం. ఇక్కడి వాతావరణానికి చాలా బావుంటాయి."

సూర్యాస్తమయం అవుతుండగా మేం తడిబట్టలతో గట్టుమీద కూర్చుని ఉండగా నౌకరు డ్రింకులు తీసుకొచ్చాడు. అప్పుడే నేను మెల్లగా. జాగ్రత్తగా, ఆ ఇద్దరు ఆడాళ్ళని ఆకర్షించడం మొదలెట్టాను. నాకు పూర్తి స్వేచ్ఛ ఉండాలేగాని ఇది నాకేమీ కష్టమైన విషయం కాదు. నాకున్న ఈ గుణం-మాటలతో ఆడదాన్ని వలలో వేసుకోడమన్నది ఎప్పుడూ ఫెయిల్ కాదు. వలలో వేసుకోడమన్నది ఒక్క మాటలతోనే కాదు—నే చెప్పదలచుకున్న విషయం ప్రతి అవయవం ద్వారా చెప్పగలను. అన్ని కదలికలు కలిసి కళ్ళద్వారా అసలు విషయాన్ని చెప్తాయి. ఇంతకు మించి నేనేం చేస్తాను అన్నది మీకు నిజంగా చెప్పలేను. అసలు రహస్యం నా ప్రయత్నం సఫలమవుతుంది.

పెద్ద మఠాచార్యుడి పెళ్ళామయినా సరె—నాతో ఒంటరిగా వదిలేస్తే పదిహేను నిముషాల్లో టేబుల్ మీదకి వంగి పెదాలు వెతల్చుచేసి కళ్ళనిండా కోరిక నింపుకునేట్టు చెయ్యగలనని నా నమ్మకం.

ఇది గొప్ప విషయం కాకపోవచ్చు. కాని ఆడాళ్ళని వల్లో వేసుకోడమనే చిన్న విద్యలో నేను అఖండుడనని చెప్పగలను. ఇలాంటి విద్య ఉన్నందుకు నన్ను నేనే అభినందించుకుంటూ, ఈ విద్య ఎప్పుడూ వృధా పోలేదని మాత్రం చెప్పగలను.

వాళ్ళకి ఎన్నో కబుర్లు చెప్పాను. నా తెలివి గురించి నేను సంపాదించిన సాలీళ్ళగురించి ఎన్నో వివరాలు కధలు చెప్పాను. వాళ్ళు నా మాటలకి నవ్వుతో తబ్బిబ్బు అయిపోయారు. భయంతో వణికి పోయారు. ఆశ్చర్యంతో ఆనంద పడ్డారు.

నాకేసి చూస్తున్న అజీజ్ కళ్ళల్లో పొగడ్త, ఆనందం కనబడ్డాయి. అతను తన తెల్లటి పళ్ళన్నీ కనబడేటట్టుగా నవ్వాడు. నేనూ తిరిగి నవ్వాను. ఆడవాళ్ళ మీద నేను చూపిస్తున్న శ్రద్ధకి అతను ఎంతో ఆనంద పడుతున్నట్టుగా కనిపించాడు.

అర్ధరాత్రి దాటేవరకు ముఖ్యమైన సంఘటన ఏదీ జరగలేదు. అందుచేత అంతకు ముందు జరిగినవన్నీ చిన్న చిన్న పాయింట్లకింద చెప్పేస్తాను:—

ఏడు గంటలకి మేం అంతా స్విమ్మింగ్‌పూల్ వదిలి డిన్నర్‌కి రెడీ కావడానికి ఇంట్లోకి వెళ్ళాం.

ఎనిమిది గంటలకి మరోసారి డ్రింక్స్ తీసుకోడానికి హాల్లో అందరం కలిశాం. ఆడవాళ్ళిద్దరూ అద్భుతంగా తయారై నగలు పెట్టుకుని హాజరయ్యారు. చేతులు లేని లోకట్ బట్టలు వేసుకున్నారు. తల్లి నల్లటి డ్రెస్ వేసుకుంటే, కూతురు నీలం రంగు డ్రెస్ వేసుకుంది. మత్తు గొలిపే పరిమళం హాలంతా వస్తోంది.

ఇద్దరి శరీర సౌష్టవం నన్ను వివశుణ్ణి చేస్తోంది.

ఎనిమిదిన్నరకి మేం డైనింగ్ హాలులోకి వెళ్ళాం. డిన్నర్ ఎంతో ఖరీదైంది. ఇక్కడ డిన్నర్‌ని వర్ణిస్తూ కాలం వృథా చెయ్యడం నాకిష్టంలేదు. భోజనం చేస్తున్నంత సేపు నాకు వచ్చిన విద్యలన్నీ ప్రయోగిస్తూ ఆడాళ్ళిద్దర్నీ ఆకర్షించడానికి, వల్లో వేసుకోవడానికి ప్రయత్నిస్తూనే ఉన్నాను. భోజనాలు ముగించే సమయానికి వాళ్ళిద్దరూ ఎండకి కరిగిపోయే వెన్నపూసలా అయిపోయారు.

డిన్నర్ పూర్తయాక మళ్ళీ హాల్లోకి వచ్చి - కాఫీ బ్రాంది తీసుకున్నాం. అజీజ్ కోరిక మీద కాసేపు బ్రిడ్జి ఆట ఆడాం.

ఆ సమాయానికి నా ప్రయత్నం బాగా చేసాననే నమ్మకం నాకు కలిగింది. నా పూర్వపు మంత్రం పనిచేసింది. పరిస్థితులు అనుకూలిస్తే ఇద్దరాడవాళ్ళు పిలిస్తే వచ్చి నా వళ్ళో వాలే పరిస్థితిలో ఉన్నారు. నా ఆలోచనలో ఏమ్మాత్రం అతిశయోక్తి లేదు.

తల్లి మొహం ఆనందంతో వెలిగి పోతోంది. కార్డులు ఆడుతున్నప్పుడు ఆమె నాకేసి చూసినప్పుడల్లా ఆమె కళ్ళు మరింత పెద్దవై-నాలుకతో మాటి మాటికి పెదాలు తడుపుకుంటోంది. దాని వెనకాల ఉద్దేశ్యం నా కర్థమైంది.

కూతురికి అంత ధైర్యం లేదుగాని-ఆమె మనసు కూడా స్పష్టంగా తెలిసి పోతోంది. ఆమె కళ్ళు నా కళ్ళను కలిసినప్పుడల్లా కళ్ళను పైకెత్తి ప్రశ్నిస్తున్నట్టుగా ఉంచి-జవాబు తానే చెప్తున్నట్టుగా నవ్వుతోంది.

"మనం ఇంక నిద్రపోయే టైం అయిందనుకుంటాను." అన్నాడు అజీజ్ తన వాచీకేసి చూస్తూ.

"పదకొండు దాటింది. రండి పోదాం."

అప్పుడో వింత జరిగింది. ఒక్క సెకను కూడా ఆలోచించకుండా, కనీసం ఒక్కసారైనా నాకేసి చూడకుండా ఆడాళ్ళిద్దరూ లేచి అతని వెనకాలే నడిచారు. నేను ఆశ్చర్యపోయాను. పోనీ అజీజ్ కోపంగా మాట్లాడాడంటే అదీ లేదు. అతని కంఠం చాలా మామూలుగా ఉంది. మేం విడిపోయేముందు ఇద్దరిలో ఒక్కరైనా ఎక్కడ కలుసుకోవాలో ఎలా కలుసుకోవాలో చెప్తారనుకున్నాను. అదేమీ జరగలేదు. ఒక్కణ్ణీ టేబుల్ దగ్గర నిలబడి ఉండగా అజీజ్ అక్కడి లైట్లు ఆర్పివేయడం మొదలెట్టాడు. అంటే నన్నుకూడా వెళ్ళి నిద్రపొమ్మని దాని అర్థం. అప్పటికే ఆడాళ్ళిద్దరూ అక్కణ్ణుంచి వెళ్ళిపోయారు.

నేను, అజీజ్, మేడమీదకి వెళ్ళాం మొదటి అంతస్తు చేరుకునే సరికి తల్లి కూతురు పక్క పక్కనే నిలబడి వెయిట్ చేస్తున్నారు

"గుడ్‌నైట్, మిస్టర్ కార్నిలియస్." తల్లి అంది.

"గుడ్‌నైట్ మిస్టర్ కార్నిలియస్." కూతురు అంది.

"గుడ్‌నైట్ మై డియర్ ఫెలో-మీకు అతిథి మర్యాదలన్నీ సక్రమంగా జరిగాయని తలుస్తాను" అని అజీజ్ అన్నాడు

ఎవరి గదుల్లోకి వారు వెళ్ళిపోయారు. నేను చేసేదేమీ లేక నిరుత్సాహంగా, నిరాసక్తంగా రెండో అంతస్థుకి వెళ్ళడానికి మెట్లెక్కుతున్నాను.

నేను నా గదిలోకి వెళ్ళి తలుపులు మూసేశాను. కిటికీలకున్న తెరలు మూసేసి ఉన్నాయి. నేను వాటిని పక్కకి తొలగించి కిటికీలోంచి బైటికి చూశాను. గాలి కదలిక లేదు—వేడిగా ఉంది. ఎవరి మీద చంద్రుడు వెన్నెల కురిపిస్తున్నాడు. వెన్నెల్లో స్విమ్మింగ్‌పూల్ లాన్‌లో అద్దం పరచినట్టుగా ఉంది.

ఇప్పుడు ఏం జరుగుతుంది?

ఎట్టి పరిస్థితుల్లోను నేను గది వదలి బైటికి వెళ్ళి కారిడార్లలో తిరగడానికి వీల్లేదు. అలా చెయ్యడం ఆత్మహత్యా సదృశం. చాలా సంవత్సరాల క్రితమే తెలుసుకున్న విషయమేమిటంటే మూడు రకాల భర్తలతో చాలా జాగ్రత్తగా ఉండాలి. అల్జీరియా, గ్రీకు, సిరియాలకు చెందిన భర్తలతో రిస్కు తీసుకోకూడదు. ఈ ముగ్గురిలో ఎవరైనా సరే-తన పెళ్ళాంతో వ్యవహారం నడుపుతున్నాడని తెలిస్తే చాలు—వెంటనే చంపేస్తారు. అజీజ్ సిరియాకు చెందినవాడు. అందుచేత ప్రస్తుత పరిస్థితుల్లో నేను అడుగు ముందుకి వెయ్యడం మంచిది కాదు. అదే ఆడాళ్ళయితే పరవాలేదు. ఏది ప్రమాదమో, ఏది కాదో వాళ్ళకి బాగా తెలుసు. కాని ఇందాక అతను వాళ్ళని పిలిచిన విధానం, వాళ్ళు అతని వెంట పరుగెత్తిన విధానం చూస్తుంటే—వాళ్ళు ఇంకా ముందుకి వెళ్ళడానికి ధైర్యం చేస్తారని నాకు అనిపించలేదు. సమస్యల్లా నేను మానసికంగా ఎంతో ఊహించుకుని, రెడీ అయ్యాను. ఫలించకపోతే నిరుత్సాహం......

బాత్రూంకెళ్ళి చల్లటి నీళ్ళ స్నానం చేశాను. అది ఎంతో ఉపకరించింది. నాకు గదిలోకి వెలుతురు పడుతుంటే నిద్ర పట్టదు అందువల్ల కర్టెన్లు దగ్గరగా జరిపాను. మంచంమీద పడుకుని పుస్తకం తీసి చదవటం మొదలెట్టాను. అర్ధరాత్రి ఒంటిగంట దాటాక లైటు ఆర్పేసి నిద్ర కుపక్రమించాను.

నాకు నిద్ర పట్టినట్టుగా ఉంది నాకు చిన్న చిన్న శబ్దాలు వినిపిస్తున్నాయి. అవేమిటో నేను వెంటనే గుర్తుపట్టాను. అంత క్రితం అలాంటి శబ్దాలు చాలాసార్లు విన్నాను-కాని ఆ శబ్దాలు నాకు ప్రపంచంలో ఏ ఇతర విషయమూ కలిగించనంత థ్రిల్ని కలిగిస్తాయి ఆ శబ్దాలు .... లోహాన్ని లోహం రాసుకుంటున్న శబ్దం. బైటనుంచి ఎవరో మెల్లిగా, జాగ్రత్తగా, ఎంతో మెలకువగా బోల్టు తీస్తున్నచప్పుడు. నాకు వెంటనే పూర్తిగా మెలకువ వచ్చేసింది. కాని నేను అస్సలు కదల్లేదు. నేను

తలుపుకేసి కన్నార్పకుండా చూస్తూ అలానే పడుకున్నాను కిటికీ కర్టెన్ల మధ్య కొద్దిగా ఖాళీ ఉంటే—అందులోంచి వచ్చే వెన్నెల వెలుతురులో లోపలికి వచ్చిన మనిషి శరీరపు ఆకృతి కొద్దిగానైనా తెల్సుకుందును కదా అనిపించింది. కాని— కన్ను పొడుచుకున్నా కనబడనంత చీకటి......

తలుపు తీసిన చప్పుడుగాని, వేసిన చప్పుడుగాని వినబళ్ళేదు. కొద్ది గాలి మాత్రం ఎంతో స్పీడుగా గదిలోకి ప్రవేశించి కిటికీ కర్టెన్లను కదిపినట్టుగా తెలుస్తోంది చెక్క చెక్కను తాకిన చప్పుడు మాత్రం మెల్లిగా వినిపించింది అంటే తలుపు మూసుకుందన్నమాట తలుపుకున్న బోల్టు వేసినట్టుగా క్లిక్ మన్న శబ్దం వినిపించింది.

తర్వాత మునివేళ్ళమీద తివాసీమీద నడుస్తున్న అలికిడి నాకు తెలుస్తోంది

అబ్దుల్ అజీజ్ చేతిలో పెద్ద కత్తితో నా మీదకు వచ్చాడేమోనని ఒక్కక్షణం అనిపించింది. కాని అంతలో మృదువైన శరీరం నా మీదకు వంగి నా చెవిలో గుసగుసలాడు తున్నట్టుగా "అస్సలు శబ్దం చెయ్యకు" అని చెప్పింది.

"ప్రియాతి ప్రియమైన ప్రియురాలా! నాకు తెలుసు నువ్వు వస్తావని...."

ఆమె తన చేతిని నా మూతికి అడ్డంగా పెట్టి 'ప్లీజ్. ఒక్క మాట కూడావద్దు' అంది చాలా మెల్లగా.

వచ్చినామె ఎవరో నాకు తెలియదు. తల్లా? కూతురా? నేను వాదించలేదు. మాట్లాడ్డం కన్నా మంచి పనులు నా పెదాలు చెయ్యగలవు. ఆమె పెదవులు కూడా. ఇక్కడే కొంచెం ఆగుతాను...

తర్వాత జరిగినదంతా నేను వర్ణించి చెప్పను. ఇలా చెప్ప లేనందుకు మీరు నన్ను క్షమించాలి కాని ఒక్క విషయం-నా జీవితంలో ఇంత వరకు ఏ స్త్రీ నన్ను ఇంత గొప్పగా సుఖపెట్టలేదు. ఆమె శరీరపు సున్నితత్వం అమోఘం. ఆమెకోరిక అద్భుతం.

ఒక్క మాటలో ఆవిద్యలో ఆమె నేర్పరి. అంతే! ఇలా అంటే గదిలోకి వచ్చినామె తల్లి అని మీరనుకునే ప్రమాదం ఉంది. కాని నేను ఖచ్చితంగా తల్లే వచ్చిందని చెప్పలేను. ఏకళలోనైనా నిష్ణాతత సంపాయించడానికి వయసు ఒక్కటే కారణం కాదు.

ఓ సారి తల్లి అని-మరోసారి కూతురు అని నేను తికమక పడ్డాను. నిజంగా వచ్చినది ఎవరైనది నేను పోల్చుకోలేక పోయాను.

ఈ సమస్యను ఛేదించడానికి సిగరెట్ ముట్టిద్దామనుకున్నాను. మరు క్షణంలో ఆమె చేయి నాచేతినుంచి సిగరెట్ పెట్టి, అగ్గిపెట్టె లాక్కుని దూరంగా విసిరేసింది. ఆమెతో మాట్లాడాలని చాలా సార్లు ప్రయత్నించాను. మూడోమాట బైటకు రాకుండానే ఆమె చేయి నానోటి మీద మూతపడేది.

సరే-గదిలోకి వచ్చిన మనిషి ఎవరైనది రేపు ఉదయం తెలుసుకుంటాను. కళ్ళలో కనబడే తృప్తినిబట్టి పోల్చుకుంటాను. ఆమె నాకేసి చూసే చూపుల్ని బట్టి పోల్చుకుంటాను మరో వంద పద్ధతుల్లో పోల్చుకుంటాను. ఏదీకుదరకపోతే ఆమె

ఎడం భుజం మీద నేను పళ్ళతో చేసిన గాటు వల్ల తెల్సుకుంటాను. నేను ఎందుకు గాటు పెట్టానో ఆమెకు తెలియదు. ఆ ఉద్విగ్నత ఆమెను తెలుసుకోనివ్వదు.

ఆ రాత్రి నా జీవితంలో మరచి పోలేని మధురమైన రాత్రి. నాలుగు గంటల తర్వాత ఆమె చివరి సారిగా నన్ను కౌగలించుకుని ఎంత త్వరగా లోపలికి వచ్చిందో అంత త్వరగా వెళ్ళి పోయింది.

మర్నాడు ఉదయం పది దాటితే గాని నాకు మెలకువ రాలేదు...మంచం మీంచి లేచి కిటికీ కర్టెన్లు పక్కకి తొలగించాను. మరో వేడిరోజు. ఎడారిలో వే.గడప బోయేరోజు. నేను చాలాసేపు స్నానం చేసి, చక్కగా డ్రెస్ చేసుకున్నాను. ఈ వయసులో కళ్ళతో మాట్లాడి ఒక స్త్రీని గదికి రప్పించుకో గలిగానని ఎంతో తృప్తిగా అనిపించింది. అందులో ఎలాంటి స్త్రీ? ఇంతకీ వచ్చినామె ఎవరో? త్వరలో తెలుస్తుంది.

నేను మెల్లగా మెట్లుదిగి కిందకి వచ్చాను.

"గుడ్ మార్నింగ్-డియర్ ఫెలో! రాత్రి బాగా నిద్రపట్టిందా?" అజీజ్ తను రాసుకుంటున్న టేబుల్ దగ్గర లేచి నిలబడి అన్నాడు.

"అద్భుతం-థాంక్యూ" ఏ మాత్రం అనుమానం పలక్కుండా అన్నాను.

అతను నాదగ్గరగా వచ్చి తన తెల్లని పళ్ళు కనిపించేట్టుగా నవ్వాడు. అతని కళ్ళు కాసేపు నామొహం మీద ఆగి-మెల్లిగా శరీరమంతా వెతుకు తున్నట్టుగా కదిలాయి.

"మీకో శుభవార్త. ఇందాక ఫోన్ వచ్చింది. మీకారుకి ఫ్యాన్ బెల్టు వచ్చిందట అతను కారుకి ఫిక్స్ చేస్తున్నాడు. ఓ గంటలో సిద్ధంగా ఉంటుంది. మీరు కాస్త టిఫిన్ తినగానే మిమ్మల్ని తీసికెళ్ళి అక్కడ దిగ బెడతాను. మీరు అక్కణ్నుంచి మీ యాత్ర కొన సాగించవచ్చు."

అతనికి నాకృతజ్ఞతలు మరీ మరీ తెలియ చేసాను.

"మీరు వెళ్ళి పోవడం మాకు చాలా బాధ కలిగిస్తోంది. మీరాక మమ్మల్ని ఎంతో ఆనందంలో ముంచింది. నిజంగా ఎంత ఆనందమో!"

డైనింగ్ రూంలో నేనొక్కణ్నే టిఫిన్ తిన్నాను. సిగరెట్ కాల్చుకో డానికి హాల్లోకి వచ్చాను. అజీజ్ ఇంకా ఏదో రాసుకుంటూనే ఉన్నాడు.

"క్షమించండి కొద్దినిముషాల్లో నాపని పూర్తయి పోతుంది మీ సూట్ కేసు సర్ది కారులో పెట్టమని నౌకరుకి చెప్పాను. మీరు వర్రీ పడాల్సిందేమీ లేదు. ఆడాళ్ళు ఏ క్షణంలో నైనా ఇక్కడికి రావచ్చు."

అతని భార్య ముందుగా అక్కడికి వచ్చింది. ఆమె ఎంతో అద్భుతంగా తయారై నైలు దేశపు రాణిలా వచ్చింది. ఆమె రాగానే నేను గమనించిన విషయం-ఆమె మెడచుట్టూ ఆకుపచ్చరంగు పెద్దరుమాలు కట్టుకుంది. అందువల్ల మెడచుట్టూ ఉన్నశరీరం ఏమాత్రం కనబడ్డం లేదు. ఆమె భర్త దగ్గరకి వెళ్ళి "గుడ్‌మార్నింగ్ డార్లింగ్" అని అతని బుగ్గ మీద ముద్దు పెట్టుకుంది.

ఎంత తెలివైన జాణ—అనుకున్నాను.

నా ఎదురుగా కుర్చీలో కూర్చుని "గుడ్ మార్నింగ్ మిస్టర్ కార్నిలయస్—రాత్రి బాగా గడిచిందా? మీకు ఇక్కడ సౌఖ్యంగా గడిచిందను కుంటాను." అంది.

ఆమె కళ్ళల్లో కనిపించిన ఆనందం మరే ఆడదానిలోను నేను ఇంత వరకు చూడలేదు. ఆ మొహంలో ఎంత ఆనందమో.......

"రాత్రి చాలా బాగా గడిచింది. థాంక్యూ!" అన్నాను అర్ధవంతంగా.

ఆమె నవ్వి సిగరెట్ అంటించింది. నేను అజీజ్ కేసి చూశాను. అతను బిజీగా ఏదో రాసుకుంటున్నాడు.

నా చేత మోసగింప బడ్డ మరో ప్రాణి తన వెనకాల జరిగిన తతంగం అతడికి తెలియదు....పాపం!

"అందరికీ గుడ్ మార్నింగ్...' గాలి దుమారంలా హాల్లోకి వస్తూ అంది అతని కూతురు!

గుడ్ మార్నింగ్ డాడీ–గుడ్ మార్నింగ్ మమ్మీ." అని ఇద్దరికీ చెరో ముద్దు ఇచ్చింది,

"గుడ్ మార్నింగ్ మిస్టర్ కార్నిలయస్"

ఆమె మంచి బట్టలు వేసుకుని మెడ చుట్టు రుమాలు కట్టుకుంది.

"రాత్రి బాగా గడిచిందా?" అని అడుగుతూ నేను కూర్చున్న కుర్చీ చేతి మీద కూర్చుంది. ఆమె శరీరం నా చేతికి తగులుతోంది. నేను వెనక్కి ఒరిగి ఆమె కేసి చూశాను. ఆమె కన్ను కొట్టింది. నిజంగా కన్ను కొట్టింది. ఆమె మొహం తేజస్సుతో, ఆనందంతో వెలిగిపోతోంది. ఆమె కళ్ళల్లో మెరుపు చూస్తే క్రితం రాత్రి గదిలోకి వచ్చిన మనిషి ఈమే ననిపిస్తోంది.

నాకు తికమకగా ఉంది. ఇద్దరిలో ఒకరికీ భుజంమీద పంటిగాటు ఉంది. కాని ఇద్దరూ మెడచుట్టూ రుమాళ్ళు కట్టుకున్నారు. ఇది యాదృచ్ఛికంగా జరిగిందా? లేక ఇద్దరూ కలిసి కుట్ర పన్నారా? ఇద్దరూ కల్సి నిజం తెల్సుకోకుండా నన్ను కట్టడి చేస్తున్నారేమో ననిపించింది. అయినా అంత అవసరం ఏముంది? ఇద్దరూ లాటరీ వేసుకుని ఒకరు నన్ను గెల్చుకున్నారా? లేక నాలాంటి విజిటర్స్‌ని ఒకరొకసారి–మరొకరింకొకసారి..........

నేను మళ్ళీ ఓసారి ఇక్కడికి రావాలి. అప్పుడు ఏం జరుగుతుందో చూడాలి. జెరుసలం నుంచి ఒకటి రెండు రోజుల్లో ఇక్కడికి వస్తేసరి! అసలు నన్ను అజీజ్ మళ్ళీ రమ్మని ఆహ్వానించేటట్టు చేసుకుంటే సరి!

"మీరు రెడీయేనా మిస్టర్ కార్నిలయస్." తన టేబుల్ దగ్గర్నుంచి లేస్తూ అజీజ్ అడిగాడు.

"ఆ–నేను రెడీ" అని చెప్పాను.

ఆడాళ్ళిద్దరూ నవ్వు ముఖాల్తో ముందుగా బైటికి నడిచి రోల్స్‌రాయిస్ దగ్గర నిలబడి ఉన్నారు. నేను వాళ్ళ చేతుల్ని ముద్దుపెట్టుకుని కొన్ని లక్షల థాంక్స్ చెప్పాను.

అప్పుడు ఫ్రంటు సీటులో అజీజ్ పక్కనే కూర్చున్నాను. అంతే కారు వెళ్ళిపోయింది. తల్లీ కూతూరు చేతులు ఎత్తి వీడ్కోలు చెప్పారు. బదులుగా నేను చేతులు ఆడించాను కారు తోటదాటి ఎడారిలోకి ప్రవేశించింది.

ప్రయాణిస్తూ మేం ఇద్దరం అవి ఇవి మాట్లాడుకున్నాం. నేను ఎంతో వినయంగా, మన్ననతో మాట్లాడుతున్నాను నన్ను మళ్ళీ వాళ్ళింటికి ఆహ్వానింప చేసుకోవాలని నా కోరిక. ఒక వేళ అతను తనంతటతాను అడగకపోతే-నేనే అడగాలి ఆ విషయం చివర్న అడుగుతాను.

గుడ్ బై మైడియర్ ఫ్రెండ్. తిరుగు ప్రయాణంలో మీ ఇంటికి వచ్చి మీతో కాసేపు ఆనందంగా గడిపే అవకాశం నాకు ఉంటుందా? అనడుగుతాను,

అతను "అలాగే" అంటాడు.

"మా అమ్మాయి చాలా అందంగా ఉంటుందని చెప్పడంలో అతిశయోక్తి లేదు కదూ!" అజీజ్ అడిగాడు.

"మీరు మరోలా అనుకోనంటే-మీ అమ్మాయిది మగాడికి పిచ్చెక్కించే అందం. మిమ్మల్ని అభినందిస్తున్నాను అంత మాత్రం చేత మీ భార్య తక్కువని కాదు. వాళ్ళిద్దర్నీ చూసే సరికి నా కాళ్ళు పైకి తేలిపోయాయంటే నమ్మండి"


"ఆ విషయం నేను గ్రహించాను. వాళ్ళిద్దరూ అల్లరి ఆడాళ్ళు. మిగిలిన మగాళ్ళతో సరదాగా ఉండి, వారిని ఆకర్షించాలని అనుకుంటారు. నాకు అందులో తప్పేమీ కనబడదు."

"అవును తప్పేమీ లేదు."

"సరదాగా, హాయిగా ఉంటారు."

"అవును-అలాగే ఉండాలి."

అరగంటలో మేం ఇస్మాలియా-జెరుసలెం రోడ్డుకి చేరుకున్నాం. అజీజ్ తన





కారుని నల్లటి తారురోడ్డు మీదకి తిప్పాడు పెట్రోలింగ్ స్టేషన్ వైపు డెబ్బై మైళ్ళ స్పీడులో కారు దూసుకు పోతోంది. మేం మరి కొద్ది నిముషాల్లో అక్కడికి చేరుకుంటాం అందువల్ల మెల్లిగా మళ్ళీ రావాలనే విషయానికి దగ్గరగా రావాలని నిర్ణయించు కున్నాను.

"మీ ఆతిథ్యాన్ని, మీ ఇంటిని మరిచి పోలేక పోతున్నాను. నిజంగా అద్భుతం! అన్నాను.

"థాంక్స్"

"మీరు ముగ్గురే ఉంటారు కాబట్టి-అప్పుడప్పుడు మీరంత ఒంటరితనం ఫీలవు తారనుకుంటాను."

"ఎక్కడైనా అది తప్పదు, ఎడారి అయినా-సిటీ అయినా అంతే! కాని మాకు విజిటర్స్ ఎక్కువగానే వస్తుంటారు. మీరు వచ్చినట్టుగానే ఎవరో ఒకరు వస్తుంటారు మీరు మాతో గడపడం మాకు ఎంతో ఆనందకరమైన విషయం."

"నేను ఎప్పటికీ మర్చిపోలేను. ఈ రోజుల్లో అలాంటి ఆతిథ్యం ఇచ్చే వారెవరు?"

నన్ను మళ్ళీ రమ్మని చెప్తాడని ఆశించాను. కాని అలాంటిదేమీ జరగలేదు.

మా ఇద్దరి మధ్య ఓ రకమైన నిశ్శబ్దం. నెలకొంది. ఇబ్బందికరమైన నిశ్శబ్దం. దాన్ని పూడ్చాలని "మీలాంటి తండ్రిని నేనెక్కడా చూళ్ళేదు." అన్నాను.

"నాలాంటి తండ్రినా?"

"అవును. ఇంతదూరంలో ఇల్లుకట్టి కూతుర్ని అతి భద్రంగా దాచుకుంటు న్నారు. ఇది చాలా చిత్రమైన విషయం."

అతను చిర్నవ్వు నవ్వి ఊరుకున్నాడు. అతని కళ్ళు రోడ్డుమీదే ఉన్నాయి. ఏమీ మాట్లాడ లేదు

పెట్రోలు బంక్ ఇంకా ఓ మైలుదూరంలో ఉంది. అప్పటికే ఎండ ముదురు తోంది. కారులోపల వేడిగా ఉంది.

"మీలాంటి తండ్రులు చాలా అరుదు." నేను కొనసాగించాను.

అతను మళ్ళీ నవ్వాడు. ఈసారి అదోరకంగా నవ్వాడు.

ఈమీ పొగడ్తలకి నేను అర్హుణ్ని కాదు. మీతో నిజం చెప్పాలంటే అందగత్తె అయిన కూతురొక్కత్తె కారణం కాదు—నేనీ ఎడారి ప్రాంతంలో నివసించడానికి."

"ఆ విషయం నాకు తెలుసు."

"మీకు తెలుసా?"

"అవును మీరు చెప్పారు. మీకు ఎడారి అంటే ఇష్టమని - నావికుడికి సము ద్రంతో ఉన్న అనుబంధం లాంటిది మీకు ఎడారితో ఉందని."

"అదీ నిజమే-కాని మరో కారణం—మూడోకారణం ఉంది.

"అల్లాగా! ఏమిటది?"

అతను జవాబు చెప్పలేదు, సీట్లో వెనక్కి ఒరిగి చేతులు చక్రం మీదుం రోడ్ కేసి చూస్తున్నాడు.

"క్షమించండి-నేను ఆ ప్రశ్న అడక్కుండా ఉండాల్సింది. అయినా నా కనవసరం."

"వద్దు - అలా అనకండి — క్షమాపణ కోరాల్సిన అవసరం లేదు."

నేను కిటికీలోంచి ఎడారి వైపు చూస్తున్నాను." నిన్నటికన్నా ఎక్కువ వేడిగా ఉన్నట్టుంది. ఇప్పుడే 100 డిగ్రీలు ఉంటుందనుకుంటాను."

"అవును."

అతను తన సీట్లో కొద్దిగా కదలి "మీకు ఆ ఇంటి గురించి పూర్తి నిజం ఎందుకు చెప్పకూడదు-అనిపిస్తోంది. మీరు ఈ విషయం ఎక్కడా చెప్పరని నమ్మకముంది."

మేం పెట్రోలు పంపుకి దగ్గరౌతున్నాం. తాను చెప్పేందుకు టైం తీసుకోవాలన్నట్టుగా అతను కారు స్పీడు తగ్గించాడు.

అరబ్బులిద్దరూ నా కారు పక్కనే నిలబడి మాకేసి చూస్తున్నారు.

"మీరు చూసిన అమ్మాయి ఒక్కతే కాదు నా కూతురు."

"అల్లాగా - నాకు ఇంకో కూతురుంది. దయనాకన్నా అయిదేళ్ళు పెద్దది."

"ఆమెకూడా అంత అందంగానూ ఉండి ఉంటుంది. అనుమానం లేదు. ఆమె ఎక్కడుంటుంది? బీరూట్ లోనా?"

"కాదు-ఆమె ఇంట్లోనే ఉంటుంది."

"ఏ ఇంట్లో? మనం ఇంత క్రితం వదిలేసిన ఇంట్లోనా?"

"అవును."

"కాని నేను చూళ్ళేదు"

"అవును-మీరు చూసి ఉండరు."

"అదే ఎందుచేత ?"

"ఆమెకు......ఆమెకు కుష్టువ్యాధి ఉంది."

నాగుండె కడుపులోకి దిగిపోయింది.

"అవును. అదెంత భయంకరమైందో నాకు తెలుసు. అందులోను ఆమె కున్నది మరీ భయంకరమైన రకం. అది మందులకి లొంగదు-అది నయమవడం కల్ల. అందుచేత ఇంటికి విజిటర్ ఎవరేనా వస్తే ఆమె మూడో అంతస్థులో తన గదిలో ఉండి పోతుంది."

కారు పెట్రోలు పంపు దగ్గరకి చేరుకుంది. అజీజ్ నా ముఖ కవళికలు చూసి "మైడియర్ ఫెలో-మీరేం కంగారు పడకండి. నిదానంగా ఉండండి. మిస్టర్ కార్నిలయస్ నిదానంగా ఉండండి. మీరు భయపడాల్సిందేమీ లేదు. అదేమీ అంటురోగం కాదు.

బాగా దగ్గర శారీరక సంబంధం ఉంటేగాని ఆ జబ్బు అంటుకోదు."

నేను మెల్లగా కారు దిగాను.

రోగిష్టి మొహంతో ఉన్న అరబ్ "ఫ్యాన్ బెల్టు బిగించాను, అంతా రెడీ." అన్నాడు నన్ను చూస్తూ.

నేను జేబులో చెయ్యి పెట్టి సిగరెట్ పెట్టె తీసుకున్నాను. నా పరిస్థితి ఎలా ఉందంటే వణుకుకి చేతిలో సిగరెట్ పెట్టె జారి కింద పడిపోయింది. వంగి సిగరెట్ పెట్టె తీసుకుని సిగరెట్ నోట్లో పెట్టుకుని అంటించుకున్నాను. నేను తల ఎత్తి చూసేసరికి రోల్స్‌రాయిస్ కారు అరమైలు దూరంలో ఉంది.

అతి వేగంగా కారు వెళ్ళిపోతోంది.

## నానృషిః కురుతే
## కావ్యం

కవిని నేను కావాలనుకుని
మూడ్ నాకు రావాలనుకుని
[illegible]
[illegible]
[illegible] ద్యం
[illegible] ద్యం
[illegible]
[illegible]
[illegible] ద్యం
[illegible] మద్యం
[illegible] మాటల జిలిబిలి
[illegible] భామను కౌగిలి
వ్యసనాలకు బానిస నైతిని
రచనలకే స్వస్తి పలికితిని
కవులు ఎవరు కావాలన్నా
నానృషిఃకురుతే కావ్యం
అన్న సూక్తి స్ఫురణకు [illegible] —వసుంధర.

Edited & Published by V. Leelavathy Raghavaiah at 1-8-519/11, Chikkadapalli, Hyd-20, & Printed by P. Ramakrishna at Raghava Printers 1-8-4/1/1, Chikkadapalli, Hyderabad-20.